





వాంకిడి : నివాళులర్పిస్తున్న నాయకులు

## ఘనంగా జిజియాబాయి జయంతి

వాంకిడి, జనవరి 12 : ఛత్రపతి శివజీ మహరాజ్ మాతృమూర్తి, రాజమాత జిజియాబాయి 427వ జయంతిని ఆదివారం వాంకిడి మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ధ విహార్‌లో దళిత మహర్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. జిజియాబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షుడు అశోక్ మహుల్కర్, అంబేద్కర్ యువజన సంఘం ప్రధాన కార్యదర్శి దుర్గం సునిల్‌కుమార్, ఉపాధ్యక్షుడు దుర్గం హంసరాజ్, శ్యామ్‌రావ్, సమాజ అధ్యక్షుడు ఎం రాజేంద్ర ప్రసాద్, కే విలాస్, నాయకులు రోషన్, సందీప్, ప్రతాప్, దీపక్ ముండే, నాగ్‌సేన్ ఉన్నారు.

బెజ్జూర్, జనవరి 12 : మండల కేంద్రంలోని రంగనాయ ఆలయ ప్రాంగణంలో జీజీయాబాయి జయంతి వేడుకలు నిర్వహించారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు తంగెడిపల్లి మహేశ్, ఆరె సంఘం నాయకులు డోకె మహేశ్, దందెర ఇస్తారి, లంగారి శ్రీనివాస్, నాయకులు జావిద్ అలీఖాన్, శంషాద్దీన్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

## 'శాలివాహన' భూములు కొనవద్దు



నిరసన తెలుపుతున్న కార్మికులు

మంచిర్యాలటౌన్, జనవరి 12 : పట్టణంలోని రంగంపేటలో ఉన్న శాలివాహన పవర్ ప్లాంటు భూములను ఎవరూ కొనవద్దని కోరుతూ ఆదివారం ప్లాంటు ఎదుట ఆ ప్లాంటులో పని చేసిన కార్మికులు నిరసన వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా ఆ ప్లాంట్ కార్మిక సంఘం నాయకులు కుంటల శంకర్, ఎడ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ.. పవర్‌ప్లాంటును మూసివేసి 26 నెలలు గడుస్తున్నదని, ఇప్పటివరకు కార్మికులకు రావాల్సిన బెన్‌ఫిట్స్ చెల్లించకుండా యాజమాన్యం కాలయాపన చేస్తుందన్నారు. కంపెనీకి సంబంధించిన భూములను రియల్ ఎస్టేట్ వ్యాపారులకు అమ్మివేయాలని చూస్తున్నారని, కార్మికులకు రావాల్సిన బెన్‌ఫిట్స్ చెల్లించేవరకు భూములను ఎవరూ కొనరాదని తెలిపారు. కార్మిక సంఘం నాయకులు శెట్టి శ్రీనివాస్, బీవీ ప్ర సాద్, నిమ్మరాజుల సత్యం, సగ్గురి ఆనంద్‌రావు, కాయితి శ్రీనివాస్, పెంట సత్యం, ఎస్ తిరుపతి, బుచ్చయ్య, శంకర్ పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తాచాటాలి

శ్రీరాంపూర్, జనవరి 12 : రానున్న స్థానిక సంస్థల (పంచాయతీ, మున్సిపాలిటీ, కార్పొరేట్) ఎన్నికల్లో తెలంగాణా వ్యాప్తంగా మున్నూరుకాపులు సత్తాచాటాలని ఆ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బోరిగం రాజారాం పిలుపునిచ్చారు. నస్పూర్ కాలనీలోని ప్రెస్‌క్లబ్‌లో ఆదివారం జిల్లా యూత్ అధ్యక్షుడు శ్రీపతి సురేశ్ అధ్యక్షతన కులస్తుల ఆత్మీయ సమ్మేళనం, సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాస్థాయి సంఘం క్యాలెండర్‌ను మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పల్లె భూమేశ్, మున్సిపల్ మాజీ చైర్మన్ తోట శ్రీనివాస్‌తో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మున్నూరుకాపు ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సీపతి బాపురావు, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి నరెండ్ల శ్రీనివాస్, జిల్లా అధికార ప్రతినిధి భాస్కర్ల రాజేశం, పట్టణ సమన్వయ కమిటీ సభ్యులు మైదం రామకృష్ణ, పెంచాల వేణు, గుడాల మల్లేశం, ధర్ని మధూకర్, నాయకులు పడాల రవీందర్, వార్డు కన్వీనర్లు గాండ్ల అంజయ్య, పానగంటి సత్తయ్య, ఆకుల నరేందర్, ఆకుల లక్ష్మణ్, రాళ్లబండి రాజన్న, గుమ్మడి తిరుపతి, అడె మధూకర్, సీపతి సదయ్య, అగ్గు సాగర్, పొగాకు రమేశ్, పెద్దపల్లి రామయ్య, రుకుం తిరుమల్, ఆకుల నరేందర్ పాల్గొన్నారు.

# నిరుపయోగం.. బస్టాండ్ ప్రాంగణం

- చింతలమానేపల్లిలో కష్టంగా ప్రజల ప్రయాణం
- సౌకర్యాలు లేక ఎండలోనే ప్రయాణికులు
- సమస్య పరిష్కరించాలని కోరుతున్న మండలవాసులు

చింతలమానేపల్లి, జనవరి 12 : చింతలమానేపల్లి ఆర్టీసీ బస్టాండ్.. నిరుపయోగంగా మారింది. సంబంధిత అధికారుల పట్టింపులేనితనం.., స్థలం లేక డ్రైవర్లు బస్సులను నిలుపకపోవడం.. వెరసీ ఈ ప్రయాణ ప్రాంగణం పశువుల పాకగా తయారైంది. రోడ్లపైనే బస్సులు ఆగుతుండడంతో ప్రయాణికులు వర్షాకాలం వానలో.., వేసవికాలం ఎండలోనే నిల్చోవాల్సిన దుస్థితి దాపురించింది. కనీస సౌకర్యాలు లేకపోవడంతో చుట్టు పక్కల దుకాణా సముదాయాలు, కూడలిలోని శివాజీ విగ్రహం నీడలో వేచిచూడాల్సి పరిస్థితి నెలకొన్నది. చింతలమానేపల్లి మండల కేంద్రంలో చాలా ఏండ్ల కింద ఆర్టీసీ బస్టాండ్ నిర్మించారు. అనంతరం నూతన మండలంగా ఏర్పడింది. అయినా ఇక్కడి బస్టాండ్ ఆధునీకరించకపోవడంతో వివిధ గ్రామాల నుంచి మండల కేంద్రానికి వచ్చే వారితో పాటు, పట్టణాలు, ఇతర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. అక్కడ స్థలం లేకపోవడంతో ఆర్టీసీ డ్రైవర్లు రోడ్లపైనే బస్సులు నిలుపుతున్నారు. దీంతో ప్రజలు వర్షాకాలం వానలో.., వేసవికాలం ఎండలోనే నిల్చోవాల్సిన దుస్థితి దాపురించింది. కనీస సౌకర్యాలు లేకపోవడంతో చుట్టు పక్కల దుకాణా సముదాయాలు, కూడలిలోని శివాజీ విగ్రహం నీడలో వేచిచూడాల్సి వస్తున్నదని వాపోతున్నారు. అలాగే దుకాణాలు, ఇళ్లలోకి విపరీతంగా దుమ్మూదూళీ వస్తున్నదని దుకాణాదారులు, యజమానులు ఆరోపిస్తున్నారు. ప్రధానంగా మూత్రశాలలు, మరుగుదొడ్లు లేక మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు స్పందించాలని, స్థలాన్ని సేకరించి, బస్టాండ్ ఏర్పాటు చేయాలని మండలవాసులు కోరుతున్నారు. ఈ విషయమై ఆర్టీసీ ఆసిఫాబాద్ డిపో మేనేజర్ విశ్వనాథ్‌ను ఫోన్‌లో వివరణ కోరగా.. ఇంతకుముందు చింతలమానేపల్లికి ప్రత్యేకంగా బస్సు సర్వీసుల లేవని పేర్కొన్నారు. ఈ మధ్య మూడు సర్వీసులు నడుపుతున్నామని తెలిపారు. త్వరలో మరో రెండు బస్సులు నడిపే ఆలోచనలో ఉన్నట్లు వివరించారు. అయితే బస్టాండ్ ఏర్పాటు స్థలం సమకూర్చేందుకు దాతలు ముందుకు వచ్చినా, ప్రభుత్వం కేటాయించినా బస్టాండ్ నిర్మించేందుకు సిద్ధమని తెలిపారు. ఈ మేరకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతామని వివరించారు.

### నూతన బస్టాండ్ నిర్మించాలి..



వివిధ గ్రామాల నుంచి వస్తున్న ప్రయాణికులు బస్టాండ్ సరిగా లేక అవస్థలు పడుతున్నారు. బస్సు కోసం వస్తే కూర్చునేందుకు ప్రయాణ ప్రాంగణం లేకుండా పోయింది. ఉన్న ప్రాంగణం కాస్త నిరుపయోగంగా మారింది. దీంతో మహిళలు, ప్రయాణికులు రోడ్ల పక్కన కూర్చుంటూ అవస్థలు పడుతున్నారు. ప్రధానంగా మూత్రశాలలు, మరుగుదొడ్లు లేక మరింత ఇబ్బందులకు గురవుతున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు దృష్టిపెట్టి, ప్రయాణికుల కష్టాలు తీర్చాలి.

**- తొంబిరె శ్రీనివాస్, చింతలమానేపల్లి**



చింతలమానేపల్లిలో నిరుపయోగంగా ఉన్న ప్రయాణ ప్రాంగణం



వేరే చోట ఉండి బస్సు కోసం వేచిచూస్తున్న ప్రయాణికులు

# ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి కృషి

సీసీసీ నస్పూర్/తాండూర్, జనవరి 12 : ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని పీఆర్టీయూ టీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులుగం దామోదర్‌రెడ్డి తెలిపారు. సీసీసీలోని ఎంఎం గార్డెన్‌లో ఆదివారం పీఆర్టీయూ టీఎస్ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు కొట్టె శంకర్ అధ్యక్షతన జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. కేజీబీవీల్లోని మహిళా ఉద్యోగుల సమస్యలపై ప్రత్యేక చొరవ చూపుతున్నట్లు చెప్పారు. ఖాళీగా ఉన్న పోస్టులను ప్రమోషన్ల ద్వారా భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. త్వరలో జరిగే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో సంఘం బలపరిచిన అభ్యర్థులు వంగ మహేందర్‌రెడ్డి, శ్రీపాల్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. మాజీ ఎమ్మెల్సీ మోహన్‌రెడ్డి, పీఆర్టీయూ టీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా బచ్చు మోహన్‌రావు, అసోసియేట్ అధ్యక్షుడిగా నిచ్చకోల మహేశ్వర్, సభ్యులుగా బిల్లా తిరుపతయ్య, మీడియా ఇన్‌చార్జిగా కూసు తిరుపతిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సమావేశంలో జిల్లా గౌరవాధ్యక్షుడు కొండు జనార్దన్, అధ్యక్షుడు కొట్టె శంకర్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షురాలు శాంకరి, కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




మాట్లాడుతున్న పీఆర్టీయు టీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులుగం దామోదర్‌రెడ్డి

## ఎస్టీపీపీలో 18న టోకెన్ సమ్మె

సీసీసీ నస్పూర్, జనవరి 12 : జైపూర్ ఎస్టీపీపీలో హెచ్‌ఎంఎస్ అనుబంధ కాంట్రాక్ట్ కార్మిక సంఘం ఆధ్వర్యంలో 18న ఒక్కరోజు చేపట్టిన టోకెన్ సమ్మెను విజయవంతం చేయాలని శ్రీరాంపూర్ ఏరియా ఉపాధ్యక్షుడు తిప్పారపు సారయ్య, కార్యదర్శి అనిల్‌రెడ్డి పిలుపునిచ్చారు. సీసీసీ నస్పూర్‌లోని యూనియన్ కార్యాలయం వద్ద ఆదివారం వారు మాట్లాడారు. జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్‌లోని కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో యాజమాన్యం విఫలమైందని ఆరోపించారు. నాయకులు దుర్గం లక్ష్మణ్, పొన్నగంటి అశోక్, తుల అనిల్, ఐత వెంకటస్వామి, రాజేంద్రప్రసాద్, చెవుల శ్రీనివాస్, మీసాల మహేందర్, మందపల్లి శ్రీనివాస్, ఉడుత వినయ్‌కుమార్, ఎర్రంశెట్టి సాయి తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరుకాపు సర్వసభ్య సమావేశం

కాసిపేట, జనవరి 12 : మండలంలోని దేవాపూర్ సల్పాలవాగు సమీపంలోని సీతారామ, ఆంజనేయ దేవాలయం వద్ద ఆదివారం మున్నూరుకాపు సంఘం అధ్యక్షుడు అగ్గి సత్తయ్య అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. నూతన కమిటీ ఎన్నికపై చర్చించారు. నాయకులు తమ తమ అభిప్రాయాలు తెలిపారు. నూతన కమిటీ ఎన్నిక 26వ తేదీన నిర్వహించేందుకు తీర్మానించారు. ఎన్నికల నిర్వహణ కమిటీ ఏర్పాటు చేశారు. నిర్వాహకులుగా సిద్ధం తిరుపతి, భారతాని సతీశ్, ఇంగు నారాయణ, చింతల భీమయ్య, సూరం కిషన్‌ను ఎన్నుకున్నారు. ఎన్నికల పరిశీలకులుగా కూకట్ల రాజేశ్, అలుగం సురేశ్, తేంద్ర శ్యాం, చెట్టి శ్రీధర్ వ్యవహరించనున్నారు. మాజీ జడ్పీటీసీ రౌతు సత్తయ్య, సిద్ధం బాపు, సిద్ధం తిరుపతి, అగ్గు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కొమ్ము సతీశ్, ఉపాధ్యక్షులు ఉస్కమల్ల గోపాల్, మచ్చ అశోక్, కోశాధికారి చింతల భీమయ్య, కార్యదర్శి కాసు సురేందర్, అధికార ప్రతినిధి పెద్దపల్లి శంకర్, గౌరవాధ్యక్షుడు మడిపెల్లి తిరుపతి, ముఖ్య సలహాదారులు నారిశెట్టి వెంకన్న, అట్టెపల్లి శ్రీనివాస్, మైదం రమేశ్, పోతురాజుల గౌరయ్య, మధు, మేకర్తి సత్యం, శ్రీనివాస్, రవి, స్వామి, రాజేందర్ పాల్గొన్నారు.

## నిషేధిత సరుకులు విక్రయిస్తే చర్యలు

తాండూర్, జనవరి 12 : నిషేధిత గ్లైపోసెట్ విత్తనాలు, గంజాయి, మాదకద్రవ్యాల రవాణా, అమ్మకాలు జరిపితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని తాండూర్ సీఐ కే కుమారస్వామి ఆదివారం ఒక ప్రకటనలో వ్యాపారులను హెచ్చరించారు. కొందరు వ్యాపారులు తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయం పొందాలన్న దురాలోచనతో నిషేధిత సరుకులు రవాణా, అమ్మకాలు చేస్తున్నట్లు విశ్వాసనీయ సమాచారం ఉందని పేర్కొన్నారు. బలమైన సాక్షాదారాల కోసం పోలీసు వ్యవస్థ నిఘా విభాగాన్ని ఏర్పాటు చేసిందని తెలిపారు. గంజాయి రవాణా వాడకం వల్ల జరిగే అనర్థాల గురించి తాండూర్ సర్కిల్ పరిధిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వివరించారు. గతంలో రేచిని గ్రామంలో జిల్లా పోలీస్ అధికారులతో గంజాయి నిర్మూలనపై అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు.

## జర్నలిస్ట్ హత్యను ఖండించాలి

శ్రీరాంపూర్, జనవరి 12 : ఛత్తీస్‌గఢ్‌లో పెట్టుబడిదారులతో బీజేపీ ప్రభుత్వం అతిదారుణంగా జర్నలిస్ట్ ముఖేశ్ చంద్రకర్‌ను హత్య చేయించడాన్ని ప్రజాస్వామికవాదులు ఖండించాలని సింగరేణి ఉద్యోగుల సంఘం(టీఎస్‌యూఎస్) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నీరటి రాజన్న, కార్యదర్శి సమ్మ రాజయ్య, రీజియన్ కార్యదర్శి గుంపుల సారయ్య ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. బస్టర్ జంక్షన్ యూట్యూబ్ చానల్ రిపోర్టర్ ముఖేశ్ చంద్రకర్‌ను అక్కడి పెట్టుబడిదారులు దారుణంగా హత్య చేశారని పేర్కొన్నారు. అవినీతి, అక్రమాలు బయటపెట్టి చూపించినందునే హత్యచేశారని ఆరోపించారు. గతంలో కూడా గులాబ్ రసూల్, శంకర్ నియోగిని, గౌరీ లంకేశ్, ఎమా పాండేను హత్యచేయించారని విమర్శించారు. రిపోర్టర్ల హత్యలను ఖండిస్తున్నామని, ఇక ముందు ఇలాంటి దాడులు, హత్యలు జరుగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.